www.apteachers.in

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ - I
# నమూనా ప్రశ్నాపత్రం - 2013 - 14
# సామాన్యశాస్త్రం

సమయం : $2^{1/2}$ గll

విద్యార్థి పేరు : ........................ తరగతి : 6వ తరగతి

క్రమ సంఖ్య : ......................... మార్కులు : 100

| సామర్థ్యం | వి.ప్ర- I | వి.ప్ర-II | వి.ప్ర- III | వి.ప్ర-IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

## I. విషయావగాహన

1. ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానం రాయుము? 2x10=20 మార్కులు

అ) ఒకే పదార్థంతో తయారయిన ఏవైనా 5 వస్తువుల పేర్లు, రెండు లేదా అంతకన్న ఎక్కువ పదార్థాలతో తయారయిన ఏవైనా 5 వస్తువుల పేర్లు రాయండి.

ఆ) కుక్కకూ, కోడికీ ఉండే కాళ్ళు, గోళ్ళను పోల్చండి. అవి వేరుగా ఉండడానికి గల కారణాలు రాయండి.

ఇ) మీ తరగతి గదిలోని అయస్కాంత, అనయస్కాంత పదార్థాల జాబితా రాయండి.

2. కింది ప్రశ్నలకు సమాధానం రాయండి. 2x5=10 మార్కులు

అ) ఉప్మాగాని లేదా నీకిష్టమైన అల్పాహారం గాని తయారు చేసే విధానం రాయండి?

ఆ) వర్షపునీరు మేఘాల నుండి నదులు, సముద్రాలలోకి ఎలా చేరుతుందో రాయండి.



www.apteachers.in

www.apteachers.in

3. కింది ప్రశ్నలకు సమాధానం రాయండి. 5x1=5 మార్కులు

అ) "పచ్చిపులుసు"లో ఏ ఏ దినుసులు ఉన్నాయో రాయండి?

ఆ) "సాంద్రీకరణ సూర్యుని వేడి వల్ల జరుగుతుంది" ఈ వాక్యాన్ని సరిచేసి రాయండి?

ఇ) ఆవాసం అంటే ఏమిటి?

ఈ) పారదర్శక పదార్థానికి రెండు ఉదాహరణ లివ్వండి?

ఉ) అయస్కాంత సూచి ఉపయోగమేమిటి?

4. కింది ఖాళీలను పూరించండి. 5x½=2½ మార్కులు

అ) నీటిలో ఉండే జంతువుల ఆవాసాన్ని .................................. అంటారు

ఆ) బ్రహ్మజెముడు, తుమ్మ, కలబంద వంటి మొక్కలను ................ మొక్కలు అంటారు.

ఇ) కొత్తిమీర మొక్కలో ............................. ను ఆహారంగా తీసుకుంటారు.

ఈ) మేఘాలు ....................... నుండి ................. కు ప్రయాణించడం వల్ల వర్షం కురుస్తుంది.

ఉ) వేటాడే జంతువులలో మాంసం చీల్చడానికి .................... ఉపయోగపడతాయి.

5. జతపరచండి 5x½=2½ మార్కులు

| | | |
|---|---|---|
| 1. బ్రహ్మజెముడు | ( ) | ఎ) నీటి లోపల |
| 2. మామిడి | ( ) | బి) భూమిలోపల |
| 3. హైడ్రిల్లా | ( ) | సి) ఎడారి |
| 4. నత్తలు | ( ) | డి) భూమిపై |
| 5. వానపాము | ( ) | సి) నీటి ఉపరితలంపై |



www.apteachers.in

www.apteachers.in

## II. ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం (10 మార్కులు)

అ) ఆహారపు గొలుసుల గురించి వివరంగా తెలుసుకోవడానికి ఎలాంటి ప్రశ్నలు అడిగి మీ సందేహాలు తీర్చుకుంటారో రాయండి?

ఆ) ఒక ఉడికించిన కోడి గుడ్డు నీటిలో మునుగుతుందా? తేలుతుందా? అనే విషయాన్ని పరిశీలిస్తూ మేరీ, అది తేలుతుందని గమనించింది. కాని వకుళ వచ్చి ఆ ఉడికించిన కోడిగుడ్డును నీటిలో మునిగేటట్లు చేసింది. ఇది ఎలా సాధ్యమయిందో ఊహించి రాయండి?

## III. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు (10 మార్కులు)

అ) దండయస్కాంతాన్ని ఉపయోగించి ఒక సూదిని అయస్కాంతంగా మార్చి, దాని నుండి దిక్సూచిని తయారు చేసే విధానాన్ని వివరించండి?

ఆ) ‘‘కొవ్వొత్తిని వెలిగిద్దాం’’ అనే కృత్యాన్ని నిర్వహించిన విధానాన్ని రాసి, దాని నుండి నీవు గమనించిన అంశాలు రాయండి?

## IV. సమాచార సేకరణ నైపుణ్యాలు - ప్రాజెక్టు పనులు (15 మార్కులు)

అ) ఆహారం నిలవ చేసే వివిధ పద్ధతుల గురించి సేకరించడానికి మీరు ఎవరెవరిని కలుస్తారు? మీరు సేకరించిన సమాచారం రాయడానికి నమూనా పట్టిక రాయండి.

ఆ) రియాజ్ కొన్ని పారదర్శక, అపారదర్శక వస్తువులను సేకరించాలనుకున్నాడు. దీని కోసం అతడు చేయవలసిన పనుల జాబితా రాయండి.

ఇ) మీరు కొలను ఆవాసాన్ని పరిశీలించారు కదా! అక్కడ మీరు చూసిన మొక్కలు, జంతువుల పేర్లు రాయండి?

## V. బొమ్మలు గీయడం - నమూనాలు తయారు చేయడం. (10 మార్కులు)

అ) మన నిత్య జీవితంలో ఉపయోగించే వస్తువులలో చెక్కతో తయారయిన ఏవైనా రెండు వస్తువుల బొమ్మలు గీయండి. వాటి ఉపయోగాలు రాయండి.



www.apteachers.in

www.apteachers.in

ఆ) మీ పాఠశాల ఆవరణలో ఉండే వివిధ ఆవాసాలను సూచిస్తూ బ్లాక్ డయాగ్రం తయారు చేయండి. ఒకటి కన్నా ఎక్కువ ఆవాసాలలో జీవించే జంతువుల పేర్లు రాయండి.

## VI. అభినందించడం, సౌందర్యాత్మక స్ప్రుహ, విలువలు నిజజీవిత వినియోగం, జీవవైవిద్యం (15 మార్కులు)

అ) భూమి ఒక పెద్ద అయస్కాంతం అని తెలుసుకొని సూర్య ఆశ్చర్యపోయాడు. ఆ విషయాన్ని కనుక్కొన్న శాస్త్రవేత్తల ఆలోచనను ప్రశంసించాడు. అయస్కాంతాలకు సంబంధించి మీరు ప్రశంసించదగిన అంశాలను ఎలా ప్రశంసిస్తారు?

ఆ) వర్షం కురవడాన్ని ప్రకృతి గొప్పదనంగా, అద్భుతమైనదిగా హర్ష అభినందించాడు. నీవు ఎలా అభినందిస్తావు?

ఇ) మీ ఇంటిలో పెంచుకునే కుక్క / పిల్లి / ఆవు మొదలైన జంతువులు మీ పట్ల ప్రేమను వ్య క్త పరుస్తాయి కదా! వాటిని చూస్తే మీకే మనిపిస్తుందో రాయండి?

***



www.apteachers.in